# అంతర్జాతీయ సంస్థలు

## ఐక్యరాజ్య సమితి

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి, భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రపంచంలోని సార్వభౌమ దేశాలు కలిసికట్టుగా 'ఐక్యరాజ్య సమితి' (ఐరాస)ను ఏర్పాటు చేసుకున్నాయి. అంతర్జాతీయ సంస్థల్లో అతి పెద్ద సంస్థ అయిన ఐరాస తాను రూపొందించుకున్న ఒక చార్టర్ (రాజ్యాంగానికి)కు లోబడి పనిచేస్తుంది. 1945, జూన్ 26న శాన్‌ఫ్రాన్సిస్కోలో ఐరాస చార్టర్‌పై 49 దేశాల ప్రతినిధులు సంతకాలు చేయడంతో సంస్థ మనుగడలోకి వచ్చింది. చైనా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, అప్పటి యూఎస్ఎస్ఆర్, యునైటెడ్ స్టేట్స్ ఇంకా ఇతర మెజారిటీ దేశాలు ఐరాస్ చార్టర్‌ను ఆమోదించిన తర్వాత 1945 అక్టోబర్ 24న ఐరాస అధికారికంగా పనిచేయడం ప్రారంభించింది. అందుకే అక్టోబర్ 24 ప్రపంచవ్యాప్తంగా ఐరాస దినంగా పాటిస్తారు. ఐరాస మొదటి సమావేశం 1946, జనవరిలో లండన్‌లో జరిగింది. ఈ సమావేశంలోనే ఐరాస మొదటి ప్రధాన కార్యదర్శిగా నార్వేకు చెందిన ట్రిగ్వేలి ఎన్నికయ్యారు. అమెరికాలోని న్యూయార్క్ లో సంస్థ ప్రధాన కార్యాలయం ఉంది.

**ఐరాస ప్రధాన అంగాలు:**

1. జనరల్ అసెంబ్లీ (సర్వ ప్రతినిధి సభ)
2. సెక్యూరిటీ కౌన్సిల్ (భద్రతా మండలి)
3. ఎకనమిక్ అండ్ సోషల్ కౌన్సిల్ (ఆర్థిక, సామాజిక మండలి)
4. ట్రస్టీషిప్ కౌన్సిల్(ధర్మ కర్తృత్వ మండలి)
5. సెక్రటేరియట్ (సచివాలయం)

**1. జనరల్ అసెంబ్లీ:** ప్రధాన కార్యాలయం న్యూయార్క్. సభ్య దేశాలన్నీ పాల్గొంటాయి. ఒక్కొక్క సభ్య దేశం ఐదుగురు ప్రతినిధులను పంపవచ్చు. కాని ఒక దేశానికి ఒకే ఓటు ఉంటుంది. ఐరాస అనుబంధ సంస్థలన్నీ జనరల్ అసెంబ్లీ ఆధ్వర్యంలో పనిచేస్తాయి. చాప్టర్‌లోని ఏ అంశంపైనైనా (సెక్యూరిటీ కౌన్సిల్ పరిధిలోని అంశాలు మినహా) జనరల్ అసెంబ్లీ చర్చించి సిఫారసులను చేస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ మూడవ మంగళవారంలో అసెంబ్లీ సమావేశమవుతుంది.

**2. సెక్యూరిటీ కౌన్సిల్:** ప్రధాన కార్యాలయం న్యూయార్క్. సభ్యుల సంఖ్య 15. ఇందులో 5 శాశ్వత సభ్యదేశాలు వీటో హక్కును కలిగి ఉంటాయి. అవి చైనా, ఫ్రాన్స్, రష్యా, యూకే, యూఎస్‌లు. శాశ్వత సభ్య దేశాలు కాని మిగిలిన 10 దేశాలను జనరల్ అసెంబ్లీ ఎన్నుకుంటుంది. ఈ దేశాలు రొటేషన్ పద్ధతిలో ప్రతి రెండు సంవత్సరాలకు సభ్యత్వం నుంచి తప్పుకుంటాయి. అంతర్జాతీయ శాంతి, భద్రతలను కాపాడటం సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన బాధ్యత. ప్రపంచంలోని ఏ దేశమైనా (ఐరాసలో సభ్యత్వం లేకపోయినా) తమ సమస్యను భద్రతా మండలికి నివేదించవచ్చు. సమస్య శాంతియుత

పరిష్కారానికి మండలి సిఫార్సులు చేస్తుంది అవసరమైతే శాంతి నెలకొల్పేందుకు సైనిక బలాన్ని కూడా వినియోగించేందుకు ఆదేశాలు జారీ చేస్తుంది.

**3. ఎకనమిక్ అండ్ సోషల్ కౌన్సిల్:** ప్రధాన కార్యాలయం న్యూయార్క్. సభ్యుల సంఖ్య 54. జనరల్ అసెంబ్లీ మూడింట రెండు వంతుల మెజారిటీతో సభ్యులను ఎన్నుకుంటుంది. ప్రతి సంవత్సరం మూడింట ఒక వంతు మంది సభ్యులను ఎంపిక చేస్తారు. అలాగే ఏటా మూడింట ఒక వంతు మంది సభ్యత్వం నుంచి రిటైర్ అవుతారు. ఐరాస అంతార్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్య, ఆరోగ్య సంబంధిత అంశాలను పర్యవేక్షిస్తుంది.

**4. ట్రస్టీషిప్ కౌన్సిల్:** ప్రధాన కార్యాలయం న్యూయార్క్. ఇందులో ఐదు శాశ్వత సభ్య దేశాలే కాక ట్రస్ట్ టెర్రిటరీస్‌ను పాలిస్తున్న దేశాలు కూడా సభ్యత్వం కలిగి ఉంటాయి. పూర్తిగా స్వయం పాలిత అధికారాలు లేని ప్రాంతాల్లో నివసించే ప్రజల భద్రతను పరిరక్షించడం కోసం కౌన్సిల్ కృషి చేస్తుంది.

**5. సెక్రటేరియట్:** సెక్రటరీ జనరల్ నేతత్వంలో సెక్రటేరియట్ పనిచేస్తుంది. సెక్రటరీ జనరల్‌ను సెక్యూరిటీ కౌన్సిల్ సిఫార్సుపై జనరల్ అసెంబ్లీ నియమిస్తుంది. పదవీ కాలం ఐదు సంవత్సరాలు. పదవీ కాలం పూర్తయ్యాక తిరిగి ఎన్నికయ్యేందుకు వీలుంది. సెక్రటేరియట్‌ను ఐరాస ప్రధాన కార్యనిర్వాహక కార్యాలయంగా పేర్కోవచ్చు. ఐరాసకు సంబంధించిన అన్ని కార్యక్రమాల సమన్వయం, పర్యవేక్షణ సెక్రటేరియట్ ప్రధాన విధి.

**సభ్యత్వ విధానం:** సెక్యూరిటీ కౌన్సిల్ సిఫార్సు అనంతరం మూడింట రెండు వంతు సభ్యుల అనుకూల ఓటు సాధించిన దేశాలు జనరల్ అసెంబ్లీలో సభ్యులుగా చేరగలవు. సభ్య దేశాల తొలగింపు కూడా ఇదే పద్ధతిలో ఉంటుంది.

**వీటో అధికారం:** దీన్ని నెగెటివ్ ఓట్ అంటారు. కేవలం శాశ్వత సభ్య దేశాలకు మాత్రమే వీటో హక్కు ఉంటుంది. వీటో ద్వారా సెక్యూరిటీ కౌన్సిల్ సిఫారసును కూడా శాశ్వత సభ్య దేశాలు రద్దు చేయగలుగుతాయి.

**ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (అంతర్జాతీయ న్యాయస్థానం):** ది హేగ్ (నెదర్లాండ్స్) ప్రధాన కార్యాలయంగా పనిచేస్తుంది. 15 మంది న్యాయమూర్తులుంటారు. వీరిని జనరల్ అసెంబ్లీ, సెక్యూరిటీ కౌన్సిల్ ఎన్నుకుంటాయి. న్యాయమూర్తుల పదవీ కాలం 9 సంవత్సరాలు. ఐరాస సభ్య దేశాలు, అనుబంధ సంస్థలకు సంబంధించిన న్యాయపరమైన అంశాలపై సలహాలిస్తుంది. అలాగే తమ ముందుకు వచ్చిన న్యాయ సంబంధ వివాదాలను విచారిస్తుంది. భారత సుప్రీం కోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ దల్వీర్ బండారి ఏప్రిల్ 27న అంతర్జాతీయ న్యాయస్థానానికి జడ్జిగా ఎంపికయ్యారు. ఈయన ఆ పదవికి ఎంపికైన నాల్గవ భారతీయుడు. అంతకు ముందు జస్టిస్ బి.ఎన్.రావు, జస్టిస్ నాగేంద్ర సింగ్, ఆర్.ఎస్. పాథక్(1989)లు ఎంపికయ్యారు.

| 2000 తర్వాత కొత్త సభ్య దేశాలు- | చేరిన కాలం |
|---|---|
| 1. తువాలు (189) | 05.09.2000 |
| 2. స్విట్జర్లాండ్ (190) | 10.09.2002 |
| 3. తూర్పు తైమూర్ (191) | 27.09.2002 |
| 4. మాంటినీగ్రో (192) | 28.06.2006 |
| 5. దక్షిణ సూడాన్ (193వ) | 14.07.2011 |

## ఐక్యరాజ్య సమితి (ఐరాస)

| | |
|---|---|
| ఐరాస స్థాపించిన సంవత్సరం | : అక్టోబర్ 24, 1945 |
| ప్రధాన కార్యాలయం | : న్యూయార్క్ (అమెరికా) |
| సభ్య దేశాల సంఖ్య | : 193 |
| 2011 (జులై 1) లో చేరిన సభ్య దేశం | : దక్షిణ సూడాన్ |
| మొదటి కార్యదర్శి | : ట్రిగ్వేలీ |
| ప్రస్తుత కార్యదర్శి | : బాన్ కీ మూన్ |
| భద్రతా మండలి సభ్యుల సంఖ్య | : 15 |
| శాశ్వత సభ్యుల సంఖ్య (వీటో అధికారం కలిగిన సభ్యులు) | : 5 (చైనా, ఫ్రాన్స్, రష్యా, యూకే, యూఎస్) |
| ఆర్థిక,సాంఘిక మండలి సభ్యుల సంఖ్య | : 54 |
| అంతర్జాతీయ న్యాయ స్థానం ప్రధాన కార్యాలయం | : హేగ్ (నెదర్లాండ్స్) |
| అంతర్జాతీయ న్యాయ స్థానం న్యాయమూర్తుల సంఖ్య | : 15 |
| సాధారణ సభకు అధ్యక్షత వహించిన భారతీయ మహిళ | : విజయలక్ష్మీ పండిట్ |
| ఐరాసలో భారత్ చేరిన సంవత్సరం | : 1945 |
| ప్రస్తుత డిప్యూటీ సెక్రటరీ జనరల్ | : డాక్టర్ ఆషా-రోజ్ మిజిరో (టాంజానియా) |
| ఐరాస గుర్తించిన అధికార భాషలు | : 6 (చైనీస్, ఇంగ్లిష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్, అరబిక్) |
| అరబిక్‌ను అధికార భాషగా గుర్తించిన సంవత్సరం | : 1973 |
| ఐరాస చిహ్నం | : ఆలీవ్ కొమ్మ |
| ఐరాస పతాకంలో రంగులు | : తెలుపు, లేత నీలం |

## ఐరాస ప్రధాన కార్యదర్శులు

| పేరు | దేశం | సంవత్సరం |
|---|---|---|
| ట్రిగ్వేలి | నార్వే | 1946-52 |
| డాగ్ హమ్మర్స్క్జోల్డ్(విమాన ప్రమాదంలోమరణించారు) | స్వీడన్ | 1953-61 (రెండు పర్యాయాలు) |
| యూథాంట్ | మయన్మార్(బర్మా) | 1962-71 (రెండు పర్యాయాలు) |
| డాక్టర్ వాల్డీమ్ | ఆస్ట్రియా | 1972-81 (రెండు పర్యాయాలు) |
| జేవియర్ పెరెజ్ డీక్యులార్ | పెరు | 1982-91 (రెండు పర్యాయాలు) |
| బౌత్రోస్ బౌత్రోస్ ఘలీ | ఈజిప్ట్ | 1992-96 |
| కోఫీ అన్నన్ | ఘనా | 1997-2007 (రెండు పర్యాయాలు) |
| బాన్ కీ మూన్ | ద.కొరియా | 2007- (రెండు పర్యాయాలు) |

## ఐరాస ఉప ప్రధాన కార్యదర్శులు

| పేరు | దేశం | సంవత్సరం |
|---|---|---|
| లూయిస్ ఫ్రిచెట్టి | కెనడా | 1998 (మార్చి 2) - 2006 (మార్చి 31) |
| మార్క్ మల్లోచ్ బ్రౌన్ | యూకే2006 | (ఏప్రిల్1) - 2006 (డిసెంబర్ 31) |
| డా. ఆషా-రోజ్ మిజిరో | టాంజానియా | 2007 (ఫిబ్రవరి1) - |

## ఐరాస సంబంధిత ఏజెన్సీలు:

### 1, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ)

ఏర్పాటైన సంవత్సరం : 1919

ప్రధాన కార్యాలయం : జెనీవా

ఉద్దేశం: సామాజికా న్యాయం పెంపొందించి, కార్మికుల జీవన స్థాయిని, పరిస్థితులను మెరుగుపరచి ఆర్థిక స్థిరత్వానికి కృషి చేయడం.

### 2. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఏఈఏ)

ఏర్పాటైన సంవత్సరం : 1957

ప్రధాన కార్యాలయం : వియన్నా

ఉద్దేశం: అణు శక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే చర్యలను ప్రోత్సహించడం.

### 3. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ)

ఏర్పాటైన సంవత్సరం : 1945

ప్రధాన కార్యాలయం : రోమ్

ఉద్దేశం: పోషకాహార విలువలు , జీవన స్థాయి పెంపు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల తయారీ,

సరఫరాను మెరుగు పరచడం ద్వారా గ్రామీణ జనాభా జీవన పరిస్థితుల్లో అభివృద్ధికర మార్పును తీసుకురావడం.

### 4. యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో)

ఏర్పాటైన సంవత్సరం : 1946

ప్రధాన కార్యాలయం : పారిస్

ఉద్దేశం: దేశాల మధ్య విద్య, శాస్త్ర, సాంస్కృతిక రంగాల్లో సహకార సంబంధాలను తద్వారా మరింతగా న్యాయం, మానవహక్కులు, స్వేచ్ఛను పెంచడం.

### 5. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్ఓ)

ఏర్పాటైన సంవత్సరం : 1948

ప్రధాన కార్యాలయం : జెనీవా

ఉద్దేశం: ప్రజలందరికీ సాధ్యమైనంతమేరకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడం.

### 6. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకనస్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐబీఆర్‌డీ)

ఏర్పాటైన సంవత్సరం : 1945

ప్రధాన కార్యాలయం : వాషింగ్టన్

ఉద్దేశం: విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, రుణాలను మంజూరు చేయడం ద్వారా సభ్య దేశాల ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి చేయడం,

### 7. వరల్డ్ మెటిరియోలజికల్ ఆర్గనైజేషన్: (డబ్ల్యూఎంఓ)

ఏర్పాటైన సంవత్సరం : 1950

ప్రధాన కార్యాలయం : జెనీవా

ఉద్దేశం: దేశాల మధ్య అంతర్జాతీయ వాతావరణ నివేదికలను ఇతర వాతావరణ సంబంధిత సేవలను పరస్పరం మార్పిడి చేసుకోవడాన్ని ప్రోత్సహించడం.

### 8. ఇంటర్ గవర్నమెంటల్ మారిటైమ్ కన్సల్టేటివ్ ఆర్గనైజేషన్ (ఐఎంసీఓ)

ఏర్పాటైన సంవత్సరం : 1958

ప్రధాన కార్యాలయం : లండన్

ఉద్దేశం: సాంకేతిక అంశాలు, సముద్రం, సముద్రయాన భద్రత అంశాల్లో దేశాల మధ్య సహకారం, కాలుష్య నివారణ చర్యలను ప్రోత్సహించడం,

### 9. యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జన్సీ ఫండ్ (యూనిసెఫ్)

ఏర్పాటైన సంవత్సరం : 1946

ప్రధాన కార్యాలయం : న్యూయార్క్

ఉద్దేశం: ప్రపంచవ్యాప్తంగా బాలల సంక్షేమం

## 10. జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారిఫ్ అండ్ ట్రేడ్ (గాట్)

1994 నుంచి దీన్ని వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్'(డబ్ల్యూటీఓ)గా పిలుస్తున్నారు

ఏర్పాటైన సంవత్సరం : 1948

ప్రధాన కార్యాలయం : జెనీవా

ఉద్దేశం: సుంకాలు తగ్గించడం ద్వారా ప్రపంచ వాణిజ్యాన్ని పెంపొందించడానికి అనువైన ఒప్పందాలను రూపొందించడం, అంతర్జాతీయ వాణిజ్యంలో ఇతర అడ్డంకులను తొలగించడం.

## 11. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎన్‌డీపీ)

ఏర్పాటైన సంవత్సరం : 1965

ప్రధాన కార్యాలయం : న్యూయార్క్

ఉద్దేశం: అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ సహజ, మానవ వనరుల ద్వారా సంపదను అభివృద్ధి చేసుకునే సామర్థ్యాలను పెంచుకునేందుకు సహాయం అందించడం.

## 12. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్‌ఈపీ)

ఏర్పాటైన సంవత్సరం : 1972

ప్రధాన కార్యాలయం : నైరోబి

ఉద్దేశం: మానవ వాతావరణానికి సంబంధించిన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం

## 13. యునైటెడ్ నేషన్స్ పాప్యులేషన్ ఫండ్ (యుఎన్ఎఫ్‌పీఏ)

ఏర్పాటైన సంవత్సరం : 1969

ప్రధాన కార్యాలయం : న్యూయార్క్

ఉద్దేశం: జనాభా సంబంధిత కార్యక్రమాలను ప్రోత్సహించడం

## 14. యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ (యుఎన్‌హెచ్‌సీఆర్)

ఏర్పాటైన సంవత్సరం : 1951

ప్రధాన కార్యాలయం : జెనీవా

ఉద్దేశం: శరణార్థులకు అంతర్జాతీయ భద్రతను కల్పించడం

## 15. యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (యునిడో)

ఏర్పాటైన సంవత్సరం : 1966

ప్రధాన కార్యాలయం : వియన్నా

ఉద్దేశం: అతి పేద దేశాల్లో (లీస్ట్ డెవలప్డ్ కంట్రీస్) అభివృద్ధికి, పరిశ్రమల ఆధునీకరణకు

సహాయాన్ని విస్తరించడం.

## 16. ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ (ఐడీఏ)

ఏర్పాటైన సంవత్సరం : 1960

ప్రధాన కార్యాలయం : వాషింగ్టన్

ఉద్దేశం: ఇది ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ. అతి పేద దేశాల్లో ప్రజల జీవన స్థాయిని పెంచేందుకు ఉద్దేశించింది.

## 17.ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ)

ఏర్పాటైన సంవత్సం : 1956

ప్రధాన కార్యాలయం : వాషింగ్టన్

ఉద్దేశం: సభ్య దేశాల్లో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు కృషి చేయడం

## 18. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్)

ఏర్పాటైన సంవత్సరం :1945

ప్రధాన కార్యాలయం : వాషింగ్టన్

ఉద్దేశం: అంతర్జాతీయ ద్రవ్య సహకారం, అంతర్జాతీయ వాణిజ్యం విస్తరణలకు దోహదం చేయడం

## 19. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏఓ)

ఏర్పాటైన సంవత్సరం : 1947

ప్రధాన కార్యాలయం : మాంట్రియల్

ఉద్దేశం: అంతర్జాతీయ విమానయాన భద్రత పెంపు, అందుకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలు, నియంత్రణలను రూపొందించడం

## 20. యూనివర్సల్ పోస్టల్ యూనియన్ (యూపీయూ)

ఏర్పాటైన సంవత్సరం : 1947

ప్రధాన కార్యాలయం : బెర్న్

ఉద్దేశం: వివిధ పోస్టల్ సర్వీసులను మెరుగు పరచడం. ఈ అంశంలో వివిధ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందింపచేయడం.

## 21. ఇంటర్నేషనల్ టెలీకమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ)

ఏర్పాటైన సంవత్సరం :1947

ప్రధాన కార్యాలయం : జెనీవా

ఉద్దేశం: రేడియో, టెలిగ్రాఫ్, టెలిఫోన్, స్పేస్ రేడియో కమ్యూనికేషన్లకు సంబంధించి అంతర్జాతీయ నియంత్రణలను రూపొందించడం.

### 22. ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ (ఐఎఫ్ఏడీ)

ఏర్పాటైన సంవత్సరం : 1977

ప్రధాన కార్యాలయం : రోమ్

ఉద్దేశం: ఆహార ఉత్పత్తిని పెంచే, విస్తరించే, పోషకాల విలువను పెంచే ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడం

### 23. యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (అంక్టాడ్)

ఏర్పాటైన సంవత్సరం : 1964

ప్రధాన కార్యాలయం : జెనీవా

ఉద్దేశం: అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసే దిశగా అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం

### 24. యునైటెడ్ నేషన్స్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (యూనిటార్)

ఏర్పాటైన సంవత్సరం : 1965

ప్రధాన కార్యాలయం : న్యూయార్క్

ఉద్దేశం: ప్రపంచ శాంతి, భద్రత, ఆర్థిక, సామాజిక వృద్ధి వంటి ఐరాస లక్ష్యాలను సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన రీసెర్చ్ ప్రాజెక్టులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను చేపట్టడం.

### 25. యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ ఫర్ పాలస్తీన్ రిఫ్యూజీస్ (యుఎన్ఆర్‌డబ్ల్యూఏ)

ఏర్పాటైన సంవత్సరం : 1949

ప్రధాన కార్యాలయం : న్యూయార్క్

ఉద్దేశం: అరబ్-ఇజ్రాయెల్ యుద్ధాల్లో ఆవాసం కోల్పోయినవారికి ఆహారం, వైద్యం, విద్య, వృత్తి పరమైన శిక్షణను అందించడం.

## ఇతర ప్రపంచ సంస్థలు

### 1.యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ (ఈఈసీ)

ఈఈసీని యూరోపియన్ ఎకనమిక్ మార్కెట్ అని కూడా అంటారు. 1957 మార్చి 25న జరిగిన రోమ్ ఒప్పందానికి (ట్రీటీ ఆఫ్ రోమ్) అనుగుణంగా ఈఈసీ ఆవిర్భవించింది. అదే రోజు బెల్జియంలోని బ్రసెల్స్‌లో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేశారు. 1958 జనవరి 1 నుంచి ఈఈసీ అధికారికంగా పనిచేయడం ప్రారంభించింది.

**లక్ష్యం:** సభ్య దేశాల మధ్య ఒక ఉమ్మడి మార్కెట్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా ఉమ్మడి ఆర్థిక ఆభివృద్ధిని పెంపొందించడం. సభ్య దేశాల మధ్య స్వేచ్ఛగా ఎగుమతులు, దిగుమతులు సాగేందుకు ఒకే మార్కెట్ (సింగిల్ మార్కెట్)ను ఏర్పాటు చేయడం. రోమ్ ఒప్పందం సభ్య దేశాల ప్రజలందరికీ కొన్ని హక్కులకు కూడా హామీనిచ్చింది.

**సభ్యులు:** ప్రారంభంలో ఆరు దేశాలు (బెల్జియం, ఫ్రాన్స్, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, అప్పటి ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, ఇటలీ) సంతకాలు చేశాయి. తర్వాత బ్రిటన్, ఐర్లాండ్, నార్వే, డెన్మార్క్‌లు చేరాయి. అయితే నార్వే తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకుంది. ఇటీవల కాలంలో గ్రీస్, స్పెయిన్, పోర్చుగల్‌లు చేరడంతో ఈఈసీ సభ్యుల సంఖ్య 12కు (1993) చేరింది.

## 2.కరేబియన్ కమ్యూనిటీ (కారికవ్)

గయానాలోని జార్జ్‌టౌన్ ప్రధాన కార్యాలయంగా 1973 ఆగస్ట్ 1న కరేబియన్ కమ్యూనిటీ ఆవిర్భవించింది. దీన్ని కరేబియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ ఏర్పాటు చేసింది.

**లక్ష్యం:** సభ్య దేశాల అభివృద్ధిని, ఆర్థిక విధానాలను సమన్వయ పరచి ఒక ఉమ్మడి బహిర్ వాణిజ్యం (ఎక్స్‌టర్నల్ ట్రేడ్), సుంకాల విధానాన్ని రూపొందించడం. అభివృద్ధిలో వెనుకబడిన సభ్య దేశాలకు సహాయ కార్యక్రమాలు రూపకల్పన చేయడం దీని పని.

**సభ్యులు:** అంగ్యుల్లా, అంటిగ్వా, బార్బడోస్, బెలిజ్, డొమినికా, గ్రెనడా, గయానా, జమైకా, మాంట్సిర్రా, సెయింట్ కిట్స్–నెవిస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, ట్రినిడాడ్ అండ్ టొబాగో

## 3. ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్)

పెట్రోలు ఎగుమతి చేసే దేశాలన్నీ కలిసి ఏర్పాటు చేసుకున్న శాశ్వత సంస్థ ఒపెక్. 1960, సెప్టెంబర్ 10–14 న జరిగిన బాగ్దాద్ సదస్సులో ఇరాన్, ఇరాక్, కువైట్, సౌదీ అరేబియా, వెనిజులా దేశాలు జెనీవా (స్విట్జర్లాండ్) ప్రధాన కార్యాలయంగా ఒపెక్‌ను ప్రారంభించాయి. 1965లో ప్రధాన కార్యాలయాన్ని జెనీవా నుంచి వియన్నాకు మార్చారు. మధ్యప్రాచ్య దేశాలు ఉత్పత్తి చేసే ముడి చమురు ధరను తగ్గిస్తున్నట్లు అంతర్జాతీయ చమురు సంస్థలు ప్రకటించడమే ఒపెక్ అవిర్భావానికి ప్రధాన కారణం.

**లక్ష్యం:** ముడి చమురు ఉత్పత్తి, ధరలను నియంత్రించడం

**సభ్యులు:** అల్జీరియా, అంగోలా, ఈక్వెడార్, గాబన్, ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్, కువైట్, లిబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నైజీరియా, కతార్, సౌది అరేబియా, వెనిజులా. ముడి చమురును భారీగా ఉత్పత్తి చేసి ఎగుమతి చేసే ఏ దేశమైనా ఒపెక్‌లో సభ్యత్వం తీసుకోవచ్చు. ఈక్వెడార్ తన సభ్యత్వాన్ని 1992 నుంచి 2007 దాక రద్దు చేసుకుంది. చమురు మార్కెట్‌లో తాను ఒంటరిగానే వ్యవహరిస్తానని ఇరాన్ ప్రకటించింది.

## 4. అరబ్ లీగ్ (లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్)

కైరో (ఈజిప్టు) ప్రధాన కార్యాలయంగా 1945 మార్చి 22న అరబ్ లీగ్ ఏర్పాటయ్యింది. ఈజిప్టు సభ్యత్వం రద్దు కావడంతో 1979లో ప్రధాన కార్యాలయాన్ని కైరో నుంచి ట్యునిస్ (ట్యునిషియా)కు మార్చారు. 1990లో కువైట్‌ను ఇరాక్ ఆక్రమించడంతో తిరిగి కైరోకు మార్చారు.

**లక్ష్యం:** అరబ్ దేశాల మధ్య సంఘీభావాన్ని పెంపొందించడం ప్రధానంగా ముస్లిం దేశాల మధ్య ఐక్యతను పెంచడం.

**సభ్యులు:** అల్జీరియా, బహ్రైన్, కామొరోస్, డిజ్‌బౌటి, ఈజిప్ట్, ఇరాక్, జోర్డాన్, కువైట్, లెబనాన్, లిబియా, మారిటీనియా, మొరోకో, ఒమన్, పాలస్తీనా, కతార్, సౌదీ అరేబియా, సోమాలియా, సూడాన్, సిరియా, ట్యునీషియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, రిపబ్లిక్ ఆఫ్ యమన్.

## 5. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టీఏ)

జెనీవా ప్రధాన కార్యాలయంగా 1960లో ప్రారంభమయ్యింది.

**లక్ష్యం:** తమ మధ్య జరిగే అన్ని పారిశ్రామిక ఉత్పత్తుల వాణిజ్యంపై సుంకాలు ఎత్తి వేయాలని సభ్యదేశాలు నిర్ణయించుకున్నాయి. దీని ద్వారా ఉమ్మడి పశ్చిమ యూరోపియన్ మార్కెట్‌ను ఏర్పాటు చేసి ప్రపంచ వాణిజ్యాన్ని పెంపొందించుకోవాలన్నది లక్ష్యం.

**సభ్యులు:** ఆస్ట్రియా, డెన్మార్క్, నార్వే, పోర్చుగల్, స్వీడన్, స్విట్జర్లాండ్, యూకెలు వ్యవస్థాపక సభ్యులు. 1970లో ఐస్‌లాండ్ చేరింది. 1972లో డెన్మార్క్, యూకేలు సభ్యత్వం నుంచి తప్పుకున్నాయి. ప్రస్తుతం ఐస్‌లాండ్, లిచ్‌టెన్‌స్టెయిన్, నార్వే, స్విట్జర్లాండ్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

## 6. బెనిలెక్స్ ఎకనమిక్ యూనియన్

బ్రసెల్స్ (బెల్జియం) ప్రధాన కార్యాలయంగా 1958లో ప్రారంభమయ్యింది.

**లక్ష్యం:** బెల్జియం, నెదర్లాండ్, లక్సెంబర్గ్ దేశాలు తమ మధ్య ఆర్థిక ఐక్యతను పెంపొందించుకోవడానికి 'బెనిలెక్స్ ఎకనమిక్ యూనియన్'ను ఏర్పాటు చేసుకున్నాయి.

**సభ్యులు:** బెల్జియం, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్

## 7. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో)

బ్రసెల్స్ (బెల్జియం) ప్రధాన కార్యాలయంగా 1949 ఏప్రిల్ 4న నాటో ఏర్పాటయ్యింది.

**లక్ష్యం:** సభ్య దేశాలు సాయుధ దాడిని ఎదుర్కొనేందుకు తగిన శక్తి సామర్థ్యాలను సొంతంగాను, ఉమ్మడిగాను పెంపొందించుకోవడానికి కృషి చేస్తాయి. సభ్య దేశాల్లో ఏ ఒక్క దేశంపై శత్రువు దాడి చేసిన అందరూ ఉమ్మడిగా ఎదుర్కోవడం. సభ్య దేశాల మధ్య వివాదాలను శాంతి, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం.

**సభ్యులు:** ఈ ఒప్పందంపై 1949లో బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, ఐస్‌ల్యాండ్, ఇటలీ, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, యూకే, యూఎస్‌ఏలు సంతకం చేశాయి. గ్రీస్, టర్కీలు 1952లోను, అప్పటి పశ్చిమ జర్మనీ 1955లో, స్పెయిన్ 1982లో చేరాయి. ఇతర సభ్యులైన బల్గేరియా, చెక్ రిపబ్లిక్, ఈస్టోనియా, హంగేరి, లాత్వియా, లిథూనియా, పోలెండ్, రొమేనియా, స్లోవేకియా,స్లోవేనియా కలిసి నాటో సంఖ్య 26కి చేరింది.

### 8. గ్రూప్ ఆఫ్ 77

ఐరాస ప్రోత్సాహంతో 1964లో ఏర్పాటయ్యింది.

**లక్ష్యం:** అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను కాపాడు కోవటం.

**సభ్యులు:** ప్రస్తుతం ఈ గ్రూప్‌లో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల నుంచి 130 అభివృద్ధి చెందుతున్న దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

### 9. కొలంబో ప్లాన్

కొలంబో (శ్రీలంక) ప్రధాన కార్యాలయంగా 1950లో ఏర్పాటయ్యింది.

**లక్ష్యం:** తాజాగా స్వాతంత్ర్యం పొందిన ఆసియన్ సభ్య దేశాల అభివృద్ధికి కృషి చేయడం.

**సభ్యులు:** ఏడు కామన్‌వెల్త్ దేశాలతో ప్రారంభమైన కొలంబో ప్లాన్‌లో ప్రస్తుతం 26 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి.

### 10. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కార్పొరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ)

పారిస్ (ఫ్రాన్స్) ప్రధాన కార్యాలయంగా 1961 సెప్టెంబర్ 30న ప్రారంభమైంది. ఆర్గనైజేషన్ ఫర్ యూరోపియన్ ఎకనమిక్ కోఆపరేషన్ (ఓఈఈసీ) 1961లో యూరోపియనేతర దేశాలు చేరడంతో ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కార్పొరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ)గా మారింది.

**లక్ష్యం:** సభ్య దేశాల్లో ఆర్థిక వృద్ధి, ఉద్యోగ కల్పన, ఆర్థిక స్థిరత్వం, జీవన స్థాయి పెంపునకు కృషి చేయడం.

**సభ్యులు:** ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, చెక్ రిపబ్లిక్, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, గ్రీస్, హంగేరి, ఐస్‌ల్యాండ్, ఐర్లాండ్, ఇటలీ, జపాన్, కొరియా, లక్సెంబర్గ్, మెక్సికో, నెదర్లాండ్స్, న్యూజిల్యాండ్, నార్వే, పోలెండ్, పోర్చుగల్, స్పెయిన్, స్లోవేక్ రిపబ్లిక్, స్వీడన్, స్విట్జర్లాండ్, టర్కీ, యూకే, యూఎస్ఏ, జర్మనీ దేశాలు.

### 11. అసోసియేషన్ ఆఫ్ సౌత్-ఈస్ట్ ఏసియన్ నేషన్స్ (ఏసియన్)

జకార్తా (ఇండోనేషియా) ప్రధాన కార్యాలయంగా 1967 ఆగస్ట్ 9న ఏర్పాటయ్యింది.

**లక్ష్యం:** ఆగ్నేయాసియా (సౌత్-ఈస్ట్ ఆసియా)లో ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసి ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడం. సామాజిక, సాంస్కృతిక, శాస్త్ర, సాంకేతిక, పాలనా రంగాల్లో ఉమ్మడి ప్రయోజనాలకు కృషి చేయడం.

**సభ్యులు:** ఇండోనేషియా, థాయ్‌ల్యాండ్. ఫిలిప్పీన్స్, మలేషియా, సింగపూర్‌లతో ప్రారంభమైంది. 1984లో బ్రూనై చేరింది. 1995లో వియత్నాంను 7వ సభ్య దేశంగా చేర్చుకున్నారు. 1997లో లావోస్, మైన్మార్‌లు, 1999 ఏప్రిల్ 30న కంబోడియా చేరడంతో మొత్తం సభ్యుల సంఖ్య 10 కి చేరింది.

## 12. సెంట్రల్ అమెరికన్ కామన్ మార్కెట్ (సీఏసీఎం)

గాటిమాల నగరం ప్రధాన కార్యాలయంగా 1960లో ఏర్పాటయ్యింది.

**లక్ష్యం:** సెంట్రల్ అమెరికా దేశాల మధ్య ఐక్యత, దిగుమతి సుంకాలు, రుసుముల్లో సమానత్వం, విదేశీ పెట్టుబడుల నియంత్రణపై ఏకత్వం సాధన.

**సభ్యులు:** కోస్టారిక, ఎల్‌సాల్వడార్, గాటిమాల, హోండురస్, నికరాగువా

## 13. అమ్నెస్టీ ఇంటర్నేషనల్

లండన్ ప్రధాన కార్యాలయంగా 1961 మే 28న ప్రారంభమైంది. బ్రిటన్‌కు చెందిన న్యాయవాది బెనిన్‌సన్ స్థాపించారు.

**లక్ష్యం:** ఇది ప్రపంచవ్యాప్త సంస్థ. మానవ హక్కుల ఉల్లంఘనలను విచారిస్తుంది. హింసను ప్రేరేపించిన లేదా పాల్పడినవారిని మినహాయించి మిగిలిన ఖైదీల విడుదలకు కృషి చేయడం, ఖైదీల విచారణ సకాలంలో జరిగేలా చూడటం, చిత్రహింసలు, మరణశిక్షల రద్దుకు ఉద్యమించడం.

**సభ్యులు:** మొత్తం 150 దేశాల నుంచి సుమారు 5 లక్షల మంది సభ్యులున్నారు.

## 14. రెడ్ క్రాస్

1859లో స్విట్జర్లాండ్‌కు చెందిన వ్యాపారవేత్త జె.హెచ్.డ్యునాంట్ ఇటలీలో పర్యటిస్తూ సాల్‌ఫెరినో యుద్ధాన్ని ప్రత్యక్షంగా చూశాడు. ఆస్ట్రియా ఆక్రమణలో ఉన్న ఇటలీని విడిపించడానికి ఫ్రాన్స్ చేసిన ఈ యుద్ధంలో తీవ్రమైన రక్తపాతం జరిగింది 30 వేల మంది సైనికులు చనిపోయారు. వేలాది మంది గాయపడ్డారు. గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించేందుకు డ్యునాంట్ సహాయ శిబిరాలను ఏర్పాటు చేశాడు. తర్వాత కాలంలో యుద్ధాల్లో గాయపడిన వారికి సాయం అందించేందుకు ఒక శాశ్వత సంస్థ ఏర్పాటుకు ఆయన పిలుపునిచ్చాడు. వెంటనే అనేక దేశాలు స్పందించాయి. 1864లో జెనీవా (స్విట్జర్లాండ్)లో ఈ అంశంపై అంతర్జాతీయ సమావేశం జరిగింది. 26 దేశాల ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ జరిగిన జెనీవా ఒప్పందంలో రెడ్‌క్రాస్ సంస్థ చిహ్నాన్ని నినాదాన్ని ఖరారు చేశారు. డ్యునాంట్ జన్మదినమైన మే 8న వరల్డ్ రెడ్ క్రాస్, రెడ్ క్రిసెంట్ దినాన్ని

పాటిస్తారు. 'ఛారిటీ ఇన్ వార్' అనేది రెడ్‌క్రాస్ నినాదం. దీని గుర్తు తెలుపు రంగుపై ఎరుపు రెడ్ క్రాస్ చిహ్నం. రెడ్ క్రాస్ సంస్థకు 1917, 1944, 1963 సంవత్సరాల్లో నోబెల్ శాంతి బహుతులు లభించాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సంస్థ 131 దేశాల్లో 20 కోట్ల మంది సభ్యులతో పనిచేస్తోంది.

## 15. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీఓ)

జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ అండ్ ట్రేడ్ (గాట్) స్థానంలో 1995 జనవరి 1న వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఏర్పాటయ్యింది.

**లక్ష్యం:** భారత్‌తో పాటు 85 వ్యవస్థాపక సభ్యదేశాలతో ప్రారంభమైంది. డబ్ల్యూటీఓను ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆర్థిక సంస్థ తర్వాత ప్రపంచానికి మూడో ఆర్థిక స్థంభంగా అభివర్ణిస్తారు. ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య వివాదాలను పరిష్కరిస్తుంది. స్వేచ్ఛా వాణిజ్య సూత్రాన్ని సేవ , వ్యవసాయ రంగాలకు విస్తరించడానికి కృషి చేస్తుంది.

## 16. కామన్‌వెల్త్

ఒకప్పటి బ్రిటిష్ సామ్రాజ్యంలోని దేశాలు, వాటి స్వతంత్ర్యానంతరం 'బ్రిటిష్ కామన్ వెల్త్ ఆఫ్ నేషన్స్'గా ఏర్పడ్డాయి. ఈ అసోసియేషన్‌ను 1947 నుంచి 'కామన్ వెల్త్ ఆఫ్ నేషన్స్'గా పిలుస్తున్నారు. కామన్ వెల్త్‌కు లిఖిత రాజ్యాంగం లేనప్పటికీ ఉమ్మడి ప్రయోజనాలకు, ఆదర్శాలకు కట్టుబడి సభ్య దేశాల మధ్య శాంతి, మానవహక్కులు పరిరక్షణకు కృషి చేస్తుంది. అలాగే సభ్య దేశాల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ప్రపంచ దేశాలపై ప్రభావం చూపుతోంది. 53 దేశాలు ( 1994లో 51వ దేశంగా దక్షిణాఫ్రికా చేరింది) సభ్యత్వం కలిగిన కామన్ వెల్త్‌కు లండన్‌లో సచివాలయం ఉంది. సభ్య దేశాల్లో జనాభా ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు ఉండటం గమనార్హం. కామన్ వెల్త్‌కు బ్రిటిష్ రాణి (క్వీన్ ఎలిజెబెత్-2) అధినేతగా వ్యవహరిస్తారు. 2008 ఏప్రిల్1న భారత దౌత్య వేత్త కమలేష్ శర్మ కామన్ వెల్త్ సెక్రటరీ జనరల్‌గా నియమితులయ్యారు.

## 17. అలీనోద్యమం

ఇది తృతీయ ప్రపంచ దేశాల ఉద్యమం. అగ్రరాజ్యాల మధ్య పోరులో ఏ దేశం తరపున ఉండకుండా భావసారూప్యత కలిగిన అభివృద్ధి చెందుతున్న దేశాలతో అలీనోద్యమం ఏర్పడింది. సభ్య దేశాలు తటస్థ విధానాన్ని అవలంభిస్తూ, పరస్పర ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకుంటాయి. అలీనోద్యమ భావనకు తొలిసారిగా 1955 ఏప్రిల్‌లో బాండుంగ్ (ఇండోనేషియా)లో జరిగిన సదస్సులో బీజం పడింది. అప్పటి భారత ప్రదాని జవహర్ లాల్ నెహ్రూ చేసిన 'పంచశీల' ప్రతిపాదనకు మద్దతు లభించింది. దీంతో 1961 సెప్టెంబర్‌లో బెల్‌గ్రేడ్ (యుగొస్లేవియా)లో మొదటి అలీన దేశాల సమావేశంలో అలీనోద్యమం అవిర్భవించింది. యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్ణో, ఈజిప్ట్ అధ్యక్షుడు జి.ఎ.నాజర్, భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అలీనోద్యమ వ్యవస్థాపక సభ్యులు. మొదటి

సమావేశంలో 25 సభ్య దేశాలతో ప్రారంభమైన అలీనోద్యమం నేడు 118 సభ్యులతో 15వ సమావేశాన్ని 2009లో ఈజిప్ట్‌లో జరుపుకుంది. 16వ సదస్సు 2012లో టెహరాన్‌లో జరగనుంది.

### అలీనోద్యమ సమావేశాలు

| | |
|---|---|
| 1. బెల్‌గ్రేడ్ | : సెప్టెంబర్ 1–6, 1961 |
| 2. కైరో | : అక్టోబర్ 5–10, 1964 |
| 3. లుసాకా | : సెప్టెంబర్ 8–10, 1970 |
| 4. అల్జీర్స్ | : సెప్టెంబర్ 5–9, 1973 |
| 5. కొలంబో | : ఆగస్ట్ 16–19, 1976 |
| 6. హవానా | : సెప్టెంబర్ 3–9, 1979 |
| 7. న్యూఢిల్లీ | : మార్చి 7–12, 1983 |
| 8. హరారే | : సెప్టెంబర్ 1–6, 1986 |
| 9. బెల్‌గ్రేడ్ | : సెప్టెంబర్ 4–7, 1989 |
| 10. జకార్త | : సెప్టెంబర్ 1–6, 1992 |
| 11. కార్టిజినా డి ఇండియాస్ | : అక్టోబర్ 18–20, 1995 |
| 12. డర్బన్ | : సెప్టెంబర్ 2–3, 1998 |
| 13. కౌలాలంపూర్ | : ఫిబ్రవరి 20–25, 2003 |
| 14. హవానా | : సెప్టెంబర్ 15–16, 2006 |
| 15. షర్మ్ ఐ షేక్ (ఈజిప్ట్) | : జులై 11–16, 2009 |
| 16. టెహరాన్ | : 2012 |

### 18. దక్షిణాసియా ప్రాంతీయ సహకార సమాఖ్య (సార్క్)

సార్క్ భావనను మొదటి సారిగా బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియా–ఉర్–రహ్మాన్ 1979లో శ్రీలంక పర్యటన సందర్భంగా ప్రకటించారు. 1985 డిసెంబర్ 8న ఢాకాలో జరిగిన మొదటి సమావేశంలో సార్క్ రూపుదిద్దుకుంది. ఖట్మండు (నేపాల్) ప్రధాన కార్యాలయం (సచివాలయం)గా ఏర్పడిన సార్క్‌లో భూటాన్, బంగ్లాదేశ్, భారత్, మాల్దీవులు, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంక దేశాలు సభ్యులు. 2007 ఢిల్లీలో జరిగిన 14వ సమావేశంలో ఆఫ్ఘనిస్థాన్ 8వ సభ్యదేశంగా చేరింది. దక్షిణాసియా ప్రజల సంక్షేమమే అలీనోద్యమ ప్రధాన లక్ష్యం. దక్షిణాసియ ప్రాంత భద్రత, ఆర్థిక ప్రగతి,సంస్కృతిక అభివృద్ధికి, తీవ్రవాదంపై పోరాటానికి సార్క్ కృషి చేస్తుంది.

### సార్క్ సమావేశాలు

| సదస్సు | దేశం | ఆతిథ్య నగరం | తేదీ |
|---|---|---|---|
| 1 | బంగ్లాదేశ్ | ఢాకా | డిసెంబర్ 7–8, 1985 |
| 2 | భారత్ | బెంగళూరు | నవంబర్ 16–17, 1986 |

| | | | |
|---|---|---|---|
| 3 | నేపాల్ | ఖట్మండు | నవంబర్ 2-4, 1987 |
| 4 | పాకిస్థాన్ | ఇస్లామాబాద్ | డిసెంబర్ 29-31, 1988 |
| 5 | మాల్దీవులు | మాలె | నవంబర్ 21-23, 1990 |
| 6 | శ్రీలంక | కొలంబో | డిసెంబర్ 21, 1991 |
| 7 | బంగ్లాదేశ్ | ఢాకా | ఏప్రిల్ 10-11, 1993 |
| 8 | భారత్ | ఢిల్లీ | మే 2-4, 1995 |
| 9 | మాల్దీవులు | మాలె | మే 12-14, 1997 |
| 10 | శ్రీలంక | కొలంబో | జులై 29-31, 1998 |
| 11 | నేపాల్ | ఖట్మండు | జనవరి 4-6, 2002 |
| 12 | పాకిస్థాన్ | ఇస్లామాబాద్ | జనవరి 2-6, 2004 |
| 13 | బంగ్లాదేశ్ | ఢాకా | నవంబర్ 12-13, 2005 |
| 14 | భారత్ | న్యూఢిల్లీ | ఏప్రిల్ 3-4, 2007 |
| 15 | శ్రీలంక | కొలంబో | ఆగస్ట్ 1-3, 2008 |
| 16 | భూటాన్ | థింపూ | ఏప్రిల్ 28-29, 2010 |
| 17 | మాల్దీవులు | అద్దూ | నవంబర్ 10-11, 2011 |
| 18 | నేపాల్ | ఖట్మండు | 2013లో జరగవలసి ఉంది |

SAKSHI